# మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం..

**కేసీఆరే మళ్లీ సీఎం**
**ఆయనతోనే తెలంగాణ భవిత బంగారం**
**ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనుల అభిప్రాయం**



చిన్న కమలాపురంలో ప్రచారం చేస్తున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు

పర్ణశాల, నవంబర్ 26 : ఈ నెలలో జరిగే శాసన సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రాబోతోందని దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని స్పష్టం చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అంటున్నారు. గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రచారం చేస్తున్న సమయాల్లో వారి ముందే గ్రామస్తులు ఇలా మాట్లాడుతున్నారు. గతంలో వారు పరిష్కరించని సమస్యలపై ప్రశ్నిస్తున్నారు. ఇతర పార్టీల గ్యారంటీ హామీల కంటే కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఎంతో బాగున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా రైతుబంధు, కల్యాణలక్ష్మి, దళితబంధు పథకాలతో ఎంతోమందిమి లబ్ధిపొందామని అంటున్నారు. గత ప్రభుత్వాల పాలనలో తాగునీటికి ఎంతో ఇబ్బంది పడ్డామని, అనేక ధర్నాలు చేశామని, కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకున్నామని గుర్తుచేస్తున్నారు. కానీ ఇప్పుడు మిషన్ భగీరథతో ఇంటింటికీ శుద్ధ జలాలు వస్తున్నాయని అంటున్నారు. అందుకే తాము ఈ సారి కారు గుర్తుకే ఓటేస్తామని, భద్రాచలంలో తెల్లం వెంకట్రావును గెలిపిస్తామని, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తామని స్పష్టం చేస్తున్నారు.

### ఆర్థికంగా అభివృద్ధి చెందాం..



చెరువుల్లో ఉచిత చేప పిల్లల పెంపకం ద్వారా చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మేమంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాం. మాతోపాటు మరెంతో మంది ఇలాంటి ఆర్థికంగా స్థిరపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ఇదంతా సాధ్యమైంది. ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న మత్స్యకారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే. సీఎం కేసీఆర్ కూడా సబ్సిడీ ద్వారా పడవలు పంపిణీ చేసి మత్స్యకారులను ఎంతో ఆదుకున్నారు. అందుకే బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటాం.

**– అర్జున్, గ్రామస్తుడు, సున్నంబట్టి గ్రామం**

### మ్యానిఫెస్టో ఎంతో బాగుంది..



బీఆర్‌ఎస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ఎంతో బాగుంది. పేదల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మహిళలకు రూ.400కే గ్యాస్ ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. పేద కుటుంబాలకు ఇది ఎంతో ఊరటనిస్తోంది. అలాగే, దివ్యాంగురాలినైన నాకు రూ.4016 పింఛన్ ఇస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. నేను కచ్చితంగా బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తా.

**–వెంబడి కోటమ్మ, దివ్యాంగురాలు, ప్రగల్లపల్లి**

## రామయ్యకు ముత్తంగి అలంకరణ



రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, నవంబర్ 6 : భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. దీంతో సీతారాములు మరింత రమణీయంగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిర్వహించారు. స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

## బీఆర్‌ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు
### అన్నె సత్యనారాయణమూర్తి



మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న సత్యనారాయణమూర్తి, నాయకులు

దుమ్ముగూడెం, నవంబర్ 6 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని కొత్త దంతెనం గ్రామంలో భద్రాచలం ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. తెల్లంను గెలిపిస్తే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటేసి తెల్లంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీకాంత్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు కొత్తా మల్లేశ్వరరావు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు పొడియం సుబ్బారావు, మారెళ్ల వెంకటనారాయణ, అల్లాడి వంశీ, తడికల వినోద్, మారెళ్ల రాంబాబు, సారంగి వెంకటరత్నం, మోతుకూరి ఝాన్సీ, రమణ, ప్రవణ్య, చంద్ర, తిరుపతయ్య, కుమారి పాల్గొన్నారు.

## పాల్వంచ వాసవీ క్లబ్‌కు ఉత్తమ క్లబ్ అవార్డు

పాల్వంచ, నవంబర్ 6: ఉభయ జిల్లాల పరిధిలోని వాసవీ క్లబ్స్ గవర్నర్ గోసపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మణుగూరులోని తుళ్లూరి ఫంక్షన్ హాల్‌లో సోమవారం 14 క్లబ్స్ సేవా కార్యక్రమాల ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో పాల్వంచ వాసవీ క్లబ్‌కు ఉత్తమ వాసవీ క్లబ్‌గా అవార్డును కైవసం చేసుకున్నది. ఈ మేరకు ఆ క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మల్లేశ్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మణి, డాన్ టూ డెస్క్ విభాగంలో రోజాలక్ష్మి పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమంలో చలువాది ప్రకాశ్, దోసపాటి వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జున్, దారా నరసింహారావు, పొలిశెట్టి శివకుమార్, గూడెపు శ్రీనివాస్, వంకధార ఇందిర, రేపాక పద్మజ, నిర్మల, తేజ, నాగశ్రీలత, పల్లపోతు సాయి పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన



అవగాహ న కల్పిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 6 : మండల పరిధిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో సోమవారం జిల్లా సమాచర పౌర సంబంధాలశాఖ అధికారి శీలం శ్రీనివాసరావు పర్యవేక్షణ, కొత్తగూడెం నియోజకవర్గ నోడల్ అధికారి, తహసీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన విద్యార్థులతో అవగాహన సదస్సు జరిగింది. నిర్వాహకులు సి-విజిల్ యాప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగతుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు వేయాలన్నారు.

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి



చర్ల, నవంబర్ 6 : కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేందుకు కృషిచేస్తానని తూతిక ప్రకాశ్ అన్నారు. భద్రాచలానికి చెందిన ప్రకాశ్ సోమవారం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా చర్ల మండలంలో బైక్‌పై పర్యటించారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మారుమూల గ్రామాల్లోకి సైతం వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బైక్‌పై కేసీఆర్ కటవుట్ ఒకవైపు.. సంక్షేమ పథకాల వివరాలు మరోవైపు.. భద్రాచలం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫొటోతో ఓటర్లను విశేషంగా ఆకర్షిస్తున్నారు.

## ఇసుక లారీ పట్టివేత



పాల్వంచ, నవంబర్ 6: భద్రాచలం వైపు నుంచి కొత్తగూడేనికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ లారీని సోమవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం.. అక్రమంగా ఇసుక తరలుతున్నదని సమాచారం అందుకున్న రెవెన్యూశాఖ అధికారులు పాల్వంచ జాతీయ రహదారిపై కాపుగాసి లారీని అడ్డుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. లారీ యజమానులపై తహసీల్దార్ నాగరాజు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఒక్కసారి అవకాశమివ్వండి..

**నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**
**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు**



ప్రముఖ వ్యాపారి ప్రభాకర్ గుప్తాను కలిసిన తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 6 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసే పార్టీలో భారీగా చేరుతున్నారని భద్రాచలం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం రాత్రి సుభాష్‌నగర్ కాలనీలో సుమారు 50 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి అవకాశమిస్తే.. భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. డిసెంబర్‌లో కరకట్ట పనులు మొదలుపెడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొలిశెట్టి రంగారావు, తాండ్ర రమణారావు, దారపునేని రాంబాబు, దుద్దుకూరి సాయిబాబా, ఎండీ నవాబ్, రత్నం రమాకాంత్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, నర్రా రాము, మామిళ్ల రాంబాబు, బల్లా రాంబాబు, ఎండీ బషీర్, మామిడి పుల్లారావు, మల్లెల లోకేశ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే హక్కులేదు

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే హక్కులేదని, వారు వస్తే నిలదీయాలని తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని పలువురు ప్రముఖులను ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి తాతా మధుసూదన్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రముఖ వ్యాపారి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కటుకూరి ప్రభాకర్ గుప్తా నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. భద్రాచలంలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలని కోరారు. పూనెం వీరభద్రం, రేపాక పూర్ణ, పూనెం కృష్ణ దొర, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# పెద్ద నల్లబెల్లిలో బీఆర్‌ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పర్ణశాల, నవంబర్ 6 : మండలంలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ గెలుపు కోసం సోమవారం ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ జానీపాషా, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, తెల్లం రామకృష్ణ, బూత్ కమిటీ నాయకులు తంతరపల్లి వెంకటేశ్వర్లు, దోమల శేఖర్, మట్టా సోమయ్య, వాగే కృష్ణ, బోడిక వెంకటేశ్, మట్టా శేఖర్, తుర్రం జయరాజ్, మడకం రమేశ్, తెల్లం వెంకటేశ్, ఊడుగుల నిరీక్షణరావు పాల్గొన్నారు.